# కాకి బంగారం

కె.వి.యల్. నరసింహారావు



పగలంతా తిరిగి తిరిగి అలసిన సూరీడు పడమటికొంత ప్రక్కకు చేరుకున్నాడు. ఆమె పైట క్రిందుగా పరుగెడుతున్న పడమటిగాలి అలలు అలలుగా తెరలు తెరలుగా తాకుతోందీ ప్రపంచాన్ని. వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంది. ఇది అటు ఆఫీసులోనో, ఇటు క్లబ్బులోనో గడపవలసిన సమయం. కానీ, మొన్న పార్టీలో మందు ఎక్కువై ముందుకు తూలిపడ్డాడు. దాంతో ఎడమ చెయ్యి మణికట్టు వద్ద విరిగింది. మూతిక్రింద గడ్డం చితికింది. దాంతో కుక్కిన పేనులాగా సిట్ అవుట్‌లో కూర్చుని 'సెల్ కార్డ్' జర్నల్ చదువుకుంటున్నాను.

కాలింగ్‌బెల్ మ్రోగింది. పనిమనిషి అప్పాయమ్మ తలుపు తెరిచింది. ప్రక్కింటి రమాదేవిగారు. రమాదేవిగారు రీజనల్ రీసెర్చ్ లాబ్స్‌లో సైంటిఫిక్ ఆఫీసర్. చాలా బిజీ మనిషి ఆవిడ్ని చూడగానే, "రాండి, రాండి నమస్తే' అంటూ ఆహ్వానించింది నా భార్య మనస్వినీ.

"చిన్న ఫేవర్ కోసం వచ్చాను డాక్టర్" మొదలుపెట్టింది రమాదేవి. "మా పనిమనిషి నా మీద ఆగ్రహించి పని మానేసింది. మరో మనిషి దొరికేదాకా ఒకటి రెండు రోజులు మీ పనిమనిషిని నాకు సహాయం పంపించగలరా?"

ఇది చాలా ఇబ్బందికరమైన కోరిక. వర్కింగ్ వుమన్ శాతం పెరిగే కొద్దీ పనిమనుషులకు గిరాకీ హెచ్చింది. పైగా వాళ్లకూ స్వంత ఆలోచనలూ, ఇష్టాయిష్టాలూ ఉంటాయి. అందువల్ల వెంటనే జవాబివ్వలేకపోయింది మనస్వినీ.


"మీకు ఇబ్బంది లేకపోతేనే సుమండి." అందుకుంది రమాదేవి; మనస్విని వెంటనే మాట్లాడలేకపోవటంతో.

"అబ్బే. నాకేం ఇబ్బంది లేదండి. కాకపోతే మా అప్పాయమ్మను పిలుస్తాను మీరే అడగండి." అని అప్పాయమ్మని పిలిచింది. విషయం విన్న వెంటనే, "అమ్మో! నాకేటవుతాదమ్మగోరూ? నాను బిజీ" అంది అప్పాయమ్మ.

'నిజమే అప్పాయమ్మ! నాకు తెలుసు. నీవు బిజీ

"అదే నిజమైతే, ఆదెమ్మతోనే మాట్లాడుదాం. ఆ సంకెళ్లు తెంచి, ఆదెమ్మ బ్రతుకులో వసంతం నింపుదాం" ఆవేశంగా చెప్పాను.

ఆ ప్రయత్నం ఆల్‌రెడీ మన అప్పాయమ్మ చేసింది. 'జీవితమంటే ముసలివాళ్ల ప్రక్కన చేరి ఉప్పుకారం లేని కూడుతిని, నైలెక్సు చీరల్లో తిరగడం కాదు. నీ బ్రతుకు విరగబూసిన మల్లె చెట్టునుండి రాలిపోయిన పువ్వు లాగా ఉంది. మరి కాస్సేపటికి వాడిపోతుంది. ఈ లోగా నచ్చినోడి గుండెల్లోకి చేర్చి దాన్ని సార్థకం చేసుకో" అని చెప్పింది. బయటపడి పెళ్లిచేసుకోమని ప్రోత్సహించింది.



అని. కాకపోతే, పిల్లలకు పరీక్షలు. ఆఫీసులో ఆడిటింగ్ జరుగుతోంది. శలవు పెట్టడానికి కుదరటం లేదు. ఏదో ఓ రెండు మూడు రోజులు. ఈలోగా ఎవర్నో ఒకర్ని ఏదో ఒక ఏర్పాటు చేసుకుంటాను." అర్థించింది రమాదేవి. అంతపెద్ద ఆఫీసరూ ప్రాధేయపడుతోంటే మనస్వినీకి ఇబ్బందిగా అనిపించింది.

"కాస్త వెసులుబాటు చేసుకో అప్పాయమ్మ. ఓ రెండ్రోజులు సాయం చేసిపెట్టు. అమ్మగారు నీకష్టం ఉంచుకోరు" రికమండ్ చేసింది మనస్విని.

"సర్లెండి. అంట్ల గిన్నెలుతోమిపెడతా. మిగతా పనులు మాత్రం మీరే చేసుకోవాలి". షరతులతో కూడిన అభయం ఇచ్చింది అప్పాయమ్మ.

అదే భాగ్యమని మురిసిపోతూ,"ఏమిటోనండీ. నెత్తిన పెట్టుకుని మరీ చూసుకుంటాను. కానీ, మా 'మల్లి' కి నామీద ఎందుకు కోపం వచ్చిందో, మాటమాత్రమైనా చెప్పకుండా మానేసింది. ఏమయినా ఈ విషయంలో మన ఎదురింటి పార్వతమ్మగారు అదృష్టవంతులు అనుకోండి.బంగారంలాంటి పనిమనిషి దొరికింది" అంది రమాదేవి.

పార్వతమ్మగారు అన్నింటిలోనూ అదృష్టవంతులే. 'మోస్ట్ ఎమికబుల్ హస్బండ్ విత్ ఫాట్ సాలరీ!(భారీ జీతం ఉండీ మచ్చికైన భర్త!?) చక్కగా చదువులు చదివి, విదేశాల్లో స్థిరపడ్డ కొడుకూ కూతురూను. వీటన్నింటికన్నా ఇరవై నాలుగు గంటలూ కంటికి రెప్పలాగా కనిపెట్టుకునుండే పనిమనిషి" అంటూ వంత పాడింది మనస్విని. ఇలాంటి ఆచమ్మ పోచమ్మ కబుర్లు మరోపది దొర్లాక శలవు తీసుకున్నారు రమాదేవిగారు.

ఆమె అటు వెళ్లంగానే అందుకుంది అప్పాయమ్మ. "ఈ యమ్మ దగ్గర ఎవ్వరూ చెయ్యలేరమ్మా పని. ఈవిడ మొగుడు తప్ప. ఇదేటన్నా గవర్నమెంటు ఉద్యోగమా? పింఛనీలున్నాయా? అంత అథార్టీ చేస్తే పట్టానికి? అందుకే ఎవళ్లూ పట్టుమని పది దినాలు పనిచెయ్యరు."

"సర్లేవే. అటు తిరగంగానే నన్ను కూడా ఇలాగే ఏదో అనేటట్లున్నావ్".

"ఛ! అదేంటమ్మగారూ! ఏదో సాతంత్రం గనక మీతో అన్నాను. అయినా చాటుమాటు ప్రేలుళ్లు నాకు సయించవమ్మా. అయినా 'మంచి పనిమనిషి దొరకాలి. అని మీకు అనిపించినట్లుగానే, మంచి ఇల్లు, మంచి అమ్మగారు దొరకాలనే మాకు ఉంటుంది. పార్వతమ్మగార్ని అదృష్టం అంటున్నారు కానీ, ఆ అదృష్టం 'ఆదెమ్మ' ది కాదేటి? ఎట్లాంటి ఇంట్లో పడిందీ అది!"

"ఎట్లాంటి ఇంట్లో పడిందేం? ఆ పార్వతమ్మగారి గొప్పతనం ఏమిటి?" ఎగేసింది మనస్విని.

"ఆ! అట్టడిగారూ. బావుంది. ఆదెమ్మ బతుకేటి? అయ్య తాగుబోతు. అమ్మకి క్షయ. తింటానికి తిండిలేక ఇది వానపాములాగా పడుండేది. పెద్దమడిసి అయ్యా అవతల కీ మూర్ఛలవెధవ కిచ్చి మనువు చేస్తిరి. ఇది ఆరీ తేరేటప్పటికి ఆ ఎదవ గుటుక్కున సచ్చె. దాంతో ఈ ముండ తిరిగి కొంపచేరే. అట్లాంటిది ఇప్పుడెట్టా ఉంది? ఏంకతా!? అది కట్టుకునేది ఫారిన్ కోక. తినేది గట్టి తిండి. పడుకునేది ఏ.సీ.గదిలో. లెగ్గానే పళ్లు తోమేది గీరల చారల పేస్టుతో. పాసిగీచేది ప్లాస్టిక్ పుల్లతో. తానం ఆడేది తొట్టిగదిలో, వాసన సబ్బుతో." పారవశ్యంలోకి వెళ్లిపోయింది అప్పాయమ్మ.

"పాచి పనిచేసే పిల్లకి ఇన్ని 'పెర్క్సు' అంటే నువ్వు అన్నట్లు వాళ్లు చాలా మంచివాళ్లే అనుకో." మనస్వినికి ఒప్పుకోక తప్పిందికాదు.


అంతటితో ఆగిపోయిం దారోజు ఆదెమ్మ బుర్రకథ.

ఆదెమ్మ మా ఎదురింటి ఇంజనీరు రంగారావు గారింట్లో పనిమనిషి. రంగారావుగారు దేశంలోనే పేరున్న పెద్ద కన్సల్టెంట్ ఇంజనీరు. పెద్ద లంకంత ఇల్లు. చలనరాతి ఫ్లోరింగులతోనూ, గ్రానైట్ గోడలతోనూ, వాల్ టు వాల్ కర్టెన్లతోనూ ఓ స్వర్గంలాగా ఉంటుంది. ఆ ఇంటినంతటినీ ఒంటిచేత్తో ఎప్పుడూ అద్దంలా మెరిసిపోయేటట్లుగా ఉంచుతుంది ఆదెమ్మ. దానికి తోడు ఇంట్లో రెండు పూటలా వంట చేస్తుంది. రకరకాల టిఫిన్లు చేస్తుంది. గిన్నెలు తోముతుంది. మిషన్లో వేసి బట్టలు ఉతుకుతుంది. ఇంట్లో నుంచి ఒక్క పైసా పోనీయదు. బయటనుంచి ఒక్క ఇసుక రేణువు రానీయదు. ఇంటిమనిషిలా పనిచేస్తుంది. ఇంటిమనిషిలా ప్రవర్తిస్తుంది. ఎప్పుడు ఎలా ప్రవర్తించాలో ఆదెమ్మకు తెలిసినంతగా ఏ పి.ఆర్.వో.కు తెలియదు అనిపిస్తుంది. కాస్త మంచిగా

## కమల్ మరో కొత్తరూపం

రకరకాల ప్రయోగాలు చేస్తూ, చిత్రాలు దెబ్బతిన్నా సర్దుకుంటూ మళ్లీ తనధోరణిలో తాను వైవిధ్యాలు వెతుక్కుంటూ వుండే కళాకారుడు కమలహాసన్. ఇప్పుడీ ఫోటోలో చూడండి. తాను తమిళ-హిందీభాషల్లో తీస్తున్న 'ఆళవందాన్' చిత్రం కోసం వేసుకున్న వేషమిది. దీనికి సంగీతదర్శకుడు నేటివరకూ ప్రముఖగాయకుడుగా పేరు తెచ్చుకున్న శంకర్‌మహదేవన్. అతనికి ఇది తమిళంలో తొలిచిత్రం సంగీతం సమకూర్చటానికి. జాతీయఅవార్డు పొందిన తిరు కెమేరామాన్. 'అణ్ణామలై, వీరా, బాషా' చిత్రాలకు దర్శకత్వం వహించి సూపర్‌హిట్లు చేసిన దర్శకుడు సురేశ్‌కృష్ణ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం ముహూర్తం చాలా గొప్పగా బాలీవుడ్ ప్రముఖుల హాజరుతో జరిగింది. బాలీవుడ్ నుంచి వచ్చినవారు రమేశ్‌సిప్పీ, సంజయ్‌లీలాభన్సాలీ, జావేద్‌అఖ్తర్, శంకర్‌మహదేవన్. ఇక దక్షిణాది నుంచి దర్శకులు మణిరత్నం, ప్రియదర్శన్, కె.విశ్వనాథ్, భారతీరాజా వచ్చారు. ప్రారంభమే ఇంతిలా వుంటే మరి చిత్రం ఏయేమసాలాలతో నిండివుంటుందో! చూద్దాం.

ఎన్.



ఉండే పనిమనుషులు ఉంటే, ప్రక్కింటి అమ్మగార్లు ఆకర్షించి, ఆ కబుర్లు ఈ కబుర్లు చెప్పి టీలు ఇచ్చి, టిఫెన్లు పెట్టీ తమ తమ ఇళ్లల్లోకి లాక్కొనడమన్నది మా కాలనీలో క్రొత్త విషయంకాదు. కానీ, ఆదెమ్మ అటువంటి ఒత్తిళ్లకు, ఆకర్షణలకు లొంగలేదు. పార్వతమ్మగారిమీద తన విశ్వాసానికి మచ్చపడనివ్వలేదు. ఎన్నో పరీక్షల్లో నెగ్గిన ఆదెమ్మ నిజాయితీ పార్వతమ్మగారిలో ఎంతో నమ్మకం పెంచింది. మనస్విని డాక్టరమ్మ. ఆదెమ్మను వశపరచుకోవటంలాంటి ఛీఫ్ ట్రిక్కులు వేయని వ్యక్తిత్వం. కనుక ఆదెమ్మ మా పనిమనిషి అప్పాయమ్మకోసం రాకపోకలకు 'వీసా' సులువుగానే లభించింది.

ఆదెమ్మకన్నా ఆదెమ్మ ఖ్యాతి దశదిశలా వ్యాపించడంతో అప్రయత్నంగా నాలోనూ క్యూరియాసిటీ మొదలయింది."సునీ! ఎవరీ ఆదెమ్మ?" అని అడిగాను. తరువాత రోజు ఉదయం బాల్కనీలో పచార్లు చేస్తుండగా చూపించింది మనస్విని నాకు ఆదెమ్మను.

ఆదెమ్మ ఇంజనీరుగారి ఇంటిముందు చిమ్మి నీళ్లు జల్లి, ముగ్గులు పెట్టే పనిలో మునిగి ఉంది. బహుశా పాతికేళ్లకు పైన, ముప్పైకి లోపు ఉండవచ్చు అనిపించింది. గుండ్రటి ముఖం, బందోబస్తుగా ఉన్న భారీ విగ్రహం. మంచి పోషణమీద ఉందేమో దిట్టంగా గూటంలా ఉంది. బుగ్గలు బూరెల్లా ఊరి ఉన్నాయి. ఒళ్లు నల్లగా ఉన్నా నిగనిగలాడుతూ నిగారింపుగా ఉంది. కళ్లు నల్లగా ఉన్నా కళగా ఉన్నాయి. జుట్టు ఒత్తుగా, బారుగా తీరుగ ఉంది.

ఈలోగా మా డ్రైవర్ కనకరాజు వచ్చాడు. వచ్చీరాంగానే ఆదెమ్మని పలకరించాడు.

"ఏంది ఆదెమ్మా? ఏటి రథం ముగ్గా?"

"ఆ! రథమే! నువ్వొచ్చి తోల్తావని"

"ఓసోస్! నువ్వు ఎక్కాలేకానీ, గాల్లో ఇమానంలాతోలనూ!"

"అంతమాత్రం వాడివే. గాల్లోకి ఎగిరించి భడాల్న ఒదిలేగలవు. క్రిందపడితే చున్నంలోకి ఎముక మిగల్దు" ఎక్కిరింపుగా అని, ఇంట్లోకి చక్కాపోయింది.

ఎంతో అమాయకంగా, నోట్లో వ్రేలుపెడితే కొరకలేనట్లుగా ఉండే మా డ్రయివర్ ఆదెమ్మతో విజృంభించి సరసాలడటం నాకు మట్టుకు మా గొప్పగా ఉందనిపించింది.

'అమ్మో! ఏమో అనుకున్నాను. వీడు గొప్ప అమాయకుడేనే!"

"ఆ! అమాయకుడు అంటే, 'అమ్మాయిలకు కులదీపకుడు' అని అర్థం".


"చేయి విరిగినా, చేవ తగ్గలేదు గురూగారికి" జోకింది మా ఆవిడ. అంతలోనే, "కనకరాజూ" అని పిలిచి, "ఆదెమ్మతో ఏమిట్రా నీ మాటలు? వాళ్ల అమ్మగారు చూశారంటే నాకు ఓ కంప్లయింటు, నీ కో వార్నింగూ ఇవ్వడానికా?" హెచ్చరించింది.

ఆదెమ్మది మా ఊరేనండమ్మగారూ. మేమంతా చిన్నప్పటినుంచి ఒకే చోట పెరిగినోళ్లం" చెప్పాడు కనకరాజు.

"అవునండి అమ్మగారూ! అది ఈడితోడిదే. చిన్నప్పటినుంచి కలిసే ఎగురుతుండేవోళ్లు ఇద్దరూ. అది చింపిరిజుట్టు. వీడు చీమిడి ముక్కు వేసుకుని." అందుకుంది అప్పాయమ్మ.

అవును అప్పాయమ్మ. ఆదెమ్మకు మొగుడు పోయాడన్నావ్. సుబ్బరంగా బొట్టుపెట్టుకుని, పూలుపెట్టుకుంటోందే! అనుమానాన్ని వ్యక్తపరచాను.

"ఏటి చెప్పమంటారు బాబుగోరు! పద్ధతి ప్రకారం బోడిని చేత్తామని కూకున్నారు కులపోళ్లు.




కానీ, పార్వతమ్మగోరే ఒప్పుకోలేదు. కులపెద్దలకి వెయ్యిరూపాయలు తప్పుకట్టి సచ్చినోడితో ఆదెమ్మకి తెంపులు చేసి తెచ్చేసుకుందా తల్లి."

"అసలీ ఆదెమ్మ పార్వతమ్మ గారికి ఎలా తెలుసు!" అడిగింది మా ఆవిడ.

"ఆదెమ్మ అమ్మ ఈయమ్మ గారింట్లోనే కదా పాచిపని చేసేది" వివరించింది అప్పాయమ్మ.

ఇవన్నీ విన్నానిక, పార్వతమ్మగారిమీదా, రంగారావుగారి మీదా నా గౌరవం పెరిగిపోయింది. వాళ్లిద్దరూ ఆ కుటుంబం పాలిట పార్వతీ పరమేశ్వరులే అనిపించింది. అంత అండగా నిలిచిన ఇంట్లో నమ్మకంగా పనిచెయ్యని పని మనుషు లుండరనిపించింది. గుండెంతా ఒక రకమైన ఆర్ద్రతతో నిండిపోయింది.

కాలం యధాప్రకారం కదలసాగింది. విరిగిన చేయి అతుక్కుని, ఫిజియో థెరపీతో సాగులోకి వచ్చి, నా పనిలోకి మామూలుగా చేరిపోయింది.

ఆరోజు ఆదివారం. తీరిగ్గా పేపరు చదువుకుంటున్నాను. అప్పుడు వచ్చాడు కనకరాజు. " ఏం కనకరాజూ? ఇవాళ వచ్చావ్?" ఏం సమాధానం లేకుండా నిల్చున్నాడు.

"డబ్బు లేమన్నా కావాలా?"

"కాదండి".

"మరి?" అర్థంకాక తలెత్తి చూశాను.

కనకరాజు మొహం వాడిపోయి ఉంది. కళ్లు రాత్రంతా నిద్రలేనట్లు ఎర్రగా ఉన్నాయి. నిరాశ అంచున నిలబడి, నిస్తేజపు సంద్రంలో ఈదులాడుతున్నట్లూగా అనిపించాడు.

"ఏంటి కనకరాజూ? అలా వున్నావ్? రా! కూర్చో. ఏమయింది చెప్పు." అనునయంగా అడిగాను.

"నేను పెళ్లి చేసుకుందా మనుకుంటున్నాను, సార్" చెప్పాడు

"ఓర్నీ! ఇది ఇలా ఏడుపు మొహంతో చెప్పే డైలాగుటయ్యా!?" హుషారుగాచెప్పాలి కానీ"

"అది కాదండీ...." నసుగుతున్నాడు కనకరాజు.

"ఎవరాపిల్ల? ఏమా కథ? చెప్పు పూర్తిగా".

"నేను ఆదెమ్మని ప్రేమించాను సార్".

"ఎవరా ఆదెమ్మ?"

"ఇంజనీరు గారింట్లో పనిచేసే ఆదెమ్మసార్.." ... " కానీ, నిన్నటిదాకా చేసుకుంటానన్న పిల్ల, నిన్నటినుంచీ చేసుకోను పొమ్మంటోంది సార్."

"అదేం?"

"వాళ్ల అమ్మగారు ఒప్పుకోడం లేదనుకుంటానుసార్".

"వాళ్ల అమ్మగారు ఒప్పుకున్నాక ఆ అమ్మగారి పెత్తనమేమిటోయ్"

"అమ్మగార్ని కాస్త పార్వతమ్మ గారితో మాట్లాడమని చెప్పండి సార్. నేను మీకు తెలుసు. నా నడవడిక తెలుసు. నాదీ పర్మనెంటు ఉద్యోగమే. ఆదెమ్మని పువ్వుల్లో పెట్టి చూసుకుంటాను సార్. మీకు ఎలాంటి మాట రానివ్వను. పార్వతమ్మ గారికి ఏమన్నా అనుమానాలుంటే దయుచేసి పోగొట్టండి." ప్రాథేయపడ్డం ఆరంభించాడు.

"సరేరా బాబూ! అలాగే మాట్లాడుదాం. అమ్మగార్ని పార్వతమ్మగారితో మాట్లాడమందాం. అవసరమైతే రంగారావుగారితో నేను మాట్లాడుతాను. సరేనా!?"

నా హామీకి పొంగిపోయాడు కనకరాజు. వాడికళ్లల్లో ఆనందంతో నీళ్లు తిరిగాయి. ఠక్కున నా కాళ్లమీద పడబోయాడు.

"ఛీ!ఛీ! ఏమిట్రా ఈ పనులు? ఆషాడభూతిలాగా?" లేపి పంపించాను.

మధ్యాహ్నం భోజనాలు ముగించి విశ్రమించాక, మెల్లిగా కదిలించాను మనస్వినిని.

"లాభంలేదండి. పార్వతమ్మగారు ఆదెమ్మ పెళ్లిచేసుకుని వెళ్లిపోవడాన్ని హర్షిస్తుందని నేను అనుకోవడం లేదు" చెప్పింది మనస్విని.

"అదేంటి మనూ? ఆదెమ్మ ఆవిడ కూతురులాంటిది. బాలవితంతువుగా మిగిలిపోవాల్సిన మనిషిని డబ్బుకట్టి విడిపించి, ఇంట్లో పెట్టుకుని స్వంత మనిషిలా పెంచుకుంటూంటే! ఆవిడ్ని అలా అంటావేమిటి? ఆవిడ చాలా పెద్దమనసున్న మనిషి లాగా ఉంటేను."

"అవన్నీ నిజమేకానీ, వీటన్నింటి వెనుకా మీరంతా ఊహించేటంత ఉన్నతమైన ఆశయాలో, లోతైన హృదయాలూ ఆవిడలో ఉన్నాయని నేను నమ్మను."

"కారణం?"

"స్వామీ! భూగోళంలో సూర్యకాంతి తగిలే భాగం ఎంత? సగం మాత్రమే. మిగతా సగం చీకటిలోనే మునిగినట్లు మనకు కనిపించేది సగం పార్వతమ్మగారు మాత్రమే."

"కానీ, ఆవిడ చీకటి గదుల్లోకి వెలుగు చోరదు. ఎలాగంటారా? ఈ గోలంతా మీకు ఇవ్వాళ తెలిసింది. కానీ కనకరాజు, ఆదెమ్మల వ్యవహారం మాకు చాలా కాలంనుండి తెలుసు. ఆదెమ్మ కనకరాజుతోనే కాదు, ఏ రాజుతోనూ మాట్లాడడం కానీ, చూడడంకానీ, పలకరించడం కానీ ఆమె ఒప్పదు."

"నిజమే. ఆదెమ్మ బాధ్యత తీసుకున్నాక ఆవిడ భయం ఆవిడది.

"అ భయం వెనుక దాగున్నది ఆదెమ్మ బ్రతుకులోని ఇన్ సెక్యూరిటీ మీద కాదు. తనకు అవసరమైన భద్రత మీద" గట్టిగా చెప్పింది మనస్విని.

"కాస్త అర్థం అయ్యేలా చెప్పండి అరుంధతీ రాయ్ గారూ!"

"అదుగో. అవే వెధవ జోకులు..... ఆదెమ్మ బ్రతుకు బంగారమైతే, మరలా తనకు అలాంటి మనిషి దొరకవద్దా!?

"అంటే, ఆదెమ్మ పార్వతమ్మగారి బానిసా? లేక వారింట్లో బందీనా?!"

"ఆహా! ఆ సంకెల్లు కనిపించవు" అవి ఏ ఉక్కు సంకెళ్లకన్నా దృఢమైనవి. వాటిని ప్రేమ సంకెళ్లు అంటారు."

"అదే నిజమైతే, ఆదెమ్మతోనే మాట్లాడుదాం. ఆ సంకెళ్లు తెంచి, ఆదెమ్మ బ్రతుకులో వసంతం నింపుదాం" ఆవేశంగా చెప్పాను.

ఆ ప్రయత్నం ఆల్‌రెడీ మన అప్పాయమ్మ చేసింది. 'జీవితమంటే ముసలివాళ్ల ప్రక్కన చేరి ఉప్పుకారం లేని కూడుతిని, నైలెక్సు చీరల్లో తిరగడం కాదు. నీ బ్రతుకు విరగబూసిన మల్లె చెట్టునుండి రాలిపోయిన పువ్వు లాగా ఉంది. మరి కాస్సేపటికి వాడిపోతుంది. ఈ లోగా నచ్చినోడి గుండెల్లోకి చేర్చి దాన్ని సార్థకం చేసుకో" అని చెప్పింది. బయటపడి పెళ్లిచేసుకోమని ప్రోత్సహించింది.

"మరి ఆదెమ్మ వినలేదా?"


'దాని సమస్యలు దానివి. అందుకే వినలేదు. పైగా పార్వతమ్మగారు సలహాపైన అబార్షన్ చేయించుకుంది. కనకరాజు తన గుండెల్లో పొదిగిన ప్రేమ మొలకల్ని గర్భంలోనే విచ్ఛిన్నం చేసింది.

"అబార్షనా!"

"అవును. చేసింది నేనే కదా!"

"మరి నువ్వు మాట్లాడక పోయావా ఆదెమ్మతో. ఈ అబార్షన్ వద్దు. కనకరాజుతో పెళ్లి చేస్తాను అని."

పార్వతమ్మగారికి ఆదెమ్మ విషయం




తెలియగానే ఆదెమ్మను వాళ్ల తమ్ముడి దగ్గర దించింది. మీ అక్కను మీకు అప్పజెప్తున్నాను. మీరేం చేసుకుంటారో చేసుకోమంది.

"మరింకేం? ఆవిడ సంకెళ్లనుండి బయటపడిపోయినట్లే కదా!"

ఆదెమ్మ తమ్ముడికి ఫ్యాక్టరీలో ఉద్యోగం వేయించింది రంగారావుగారే. ఆదెమ్మ తమ్ముడికో ఆడపిల్ల. ఆ ఆడపిల్లకో మేనబావ ఉన్నారు. ఆమెను బావగాడ్ని ఫీజులు కట్టి చదివిస్తున్నది రంగారావుగారే. రేపు వాడికి ఉద్యోగం వేయించాల్సిందీ రంగారావుగారే! ఆదెమ్మ పార్వతమ్మ గారింట్లో పడి పనిచేయకపోతే ఇవన్నీ ఎలా జరుగుతాయి. దాని తమ్ముడి కూతురికి ఉద్యోగస్తుడైన భర్త ఎలా లభిస్తాడు?

"అందుకనే.... ఆదెమ్మను వాళ్ల తమ్ముడు కొట్టాడు. తల్లి, మరదలు తిట్టారు. ఆదెమ్మ కొప్పుతీసి గుండు గీయించి గుడ్డ నెత్తి నేసి గుడిసెలో కూర్చోబెట్టి ఉండాల్సిందని తిట్టింది మరదలు. వచ్చుగా సాగిపోతున్న సంసారంలో చిచ్చు పెట్టాడు వెధవ అని కనకరాజునీ, గుడిలాంటి ఇంట్లో చేరికూడా గుడిసేటి పనులు చేసి చెడిపోయింది ముండ అని ఆదెమ్మని తిట్టిపోసిందిట కాటికి కాలు చాచుకున్న ఆదెమ్మతల్లి. అందువల్ల ఆదెమ్మ మళ్లీ పార్వతమ్మగారి పంచన చేరింది. ఖరాఖండీగా చెప్పింది కనకరాజుతో ఇంక తన జోలికి రావద్దని.

"ఆదెమ్మా!" కనకరాజుకి నీవంటే ప్రాణం నిన్ను గుండెల్లో పెట్టుకుంటాడు. నీ బ్రతుకు నీకు ముఖ్యం ఈ లోకంలో ఎవడెలా పోతే నీకెందుకూ?" అని ధైర్యం చెప్పలేకపోయావా?"

"అదీ అయింది. నే నొక్కదాన్ని సుఖపడి ఇందర్ని ఉసురు పెట్టడం మంచిదంటారా అమ్మగారూ? అది నావల్ల కాదు. అందుకే నా కీ అబార్షన్ చేసి నాకు సాయం చేసి పెట్టండి" అంటూ నా కాళ్లమీద పడింది అని ముగించింది మనస్విని.

ఆ రాత్రి శాంతికోసం వెతికీ, వేసారీ, అలిసి సొలసి మధుపాత్రలో మునిగిపోయాను. తెల్లవారాక, కనకరాజుకు మొహం చూపించలేక క్యాంపు వంకతో మొహం చాటేశాను.

క్యాంపు నుండి తిరిగొచ్చేటప్పటికి మరోవారం గడిచిపోయింది. తిరిగి తిరిగి అలసిన శరీరాన్ని బెడ్రూంలో సేద తీరుస్తుండగా అప్పాయమ్మ మాటల్తో మెలుకువ వచ్చింది.

"దశంటే ఆదెమ్మదమ్మా దశ!" అంటోంది.

"ఏమిటే ఆ దశ కొత్తగా!?" అడుగుతోంది మనస్విని.

"రంగారావుబాబుగారూ, పార్వతమ్మ అమ్మగారూ తీర్థయాత్రలకి వెళ్లారంటమ్మా. ఆళ్లతో ఆదెమ్మనికూడా తోలకపోయారమ్మా, సివాచలం కొండకి బస్సెక్కి పోటానికి డబ్బుల్లేక నడిచిపోయే గుంట ఏ.సీ.రైల్లో 'కాచీ' దాకా ఎల్లడమేటి? ఎంతదృష్టం? ఎంతదృష్టం? దేనికయినా పెట్టే పుట్టాల! అయును కొండలు కూడా చూపిత్తారంటమ్మా" ఏకరువు పెడుతోంది అప్పాయమ్మ.

"పోనీలేవే! పాపం. వాళ్లిద్దరికీ రెక్కలు ముక్కలు చేసుకుని మరీ పని చేస్తోందిగా ఆ కొంపలో పడి"అంది మనస్విని.

"ఎందుకు సెయ్యదేటి" కైలాసంలో పార్వతీ పరమేశ్వరులకి ఎంత చాకిరీ చేస్తే ఏటి? పుణ్యమే కదా!" అష్టోత్తరమో, శతనామార్చనో చేస్తోంది అప్పాయమ్మ.

■